# యేసు, మన ప్రధాన యాజకుడు

## (Jesus our High Priest)

**పాఠ్యోద్దేశం** : ప్రధాన యాజకుడి అవసరం మనకు తీర్చటానికి యేసు మెల్కీసెదకు క్రమంలో ఎలా యాజకుడయ్యాడో, మనకోసం వ్యక్తిగత యాజకునిగా పనిచేయు నిమిత్తం తనను తాను ఎట్లు సిద్ధం చేసుకున్నాడో చూపించుట.

### ఉపోద్ఘాతం

ఐదవ భాగంలో మన మొదటి పాఠంలో ఒక ఆత్మ సంబంధమైన స్థితిని గూర్చి మనం చదువుకొన్నాం. "క్రీస్తునందు" అని బైబిలు దానిని గుర్తిస్తుంది. ఆ తరువాత పాఠాలలో ఈ పరిధిలోనికి ప్రవేశించటం ఎట్లో, నీతిమంతులుగా తీర్చబడుట, పరిశుద్ధ పరచబడుట అనే ఉపదేశాలు విశ్వాసులైన క్రైస్తవుల కోసం ఎలా పనిచేస్తాయో మనం నేర్చుకొన్నాం. "అనేక మంది కుమారులను మహిమకు తెచ్చుటకు" మానవుల కోసం "కాలము సంపూర్ణము కాగా" క్రీస్తు ద్వారా ఆత్మసంబంధమైన ఈ వాస్తవములను దేవుడు యేర్పాటు చేసినాడు (హెబ్రీ 2:10; ఎఫెసీ. 1:10). విశ్వాసం చేతనే ఇవన్నీ గ్రహింపు అయ్యి పనిచేస్తాయి. కాన, విశ్వాసుల కోసం మాత్రమే దేవుని వాక్యోపదేశము లందలి విశ్వాసం ద్వారా "క్రీస్తునందు" అనే యుగం వాస్తవమవుతుంది. నిజమైన విశ్వాసులు లేక పరిశుద్ధులు ప్రతీ ఉపదేశాన్ని, ఆశీర్వాదాన్ని, వాతావరణాన్ని ప్రభావితం చేసే వ్యక్తులను గూర్చి అతడు గ్రహిస్తే ఈ యుగం వారి కోసం యేకంగా సమకూర్చ బడుతుంది.

"క్రీస్తునందు" అనే స్థితితో సంఘములకు గల సంబంధాన్ని అభినందించటానికి దోహదం చేసే ఒక లేఖనం హెబ్రీ 3:6 లో వుంది. ఈ లేఖనంలో గ్రంథకర్త, "అయితే క్రీస్తు కుమారుడైయుండి, ఆయన ఇంటి మీద నమ్మకముగా ఉన్నాడు. ధైర్యమును నిరీక్షణవలని ఉత్సాహమును తుదమట్టుకు స్థిరముగా చేపట్టిన యెడల మనమే ఆయన ఇల్లు." క్రైస్తవులు "యేసుక్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మ సంబంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా ఉండునట్లు మీరును సజీవమైన రాళ్ళ వలె నుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు (1 పేతురు 2:5). మనం క్రీస్తుయొక్క శరీరమై ఉన్నందున క్రీస్తులో పాలివారమై ఉన్నాం (రోమా 12:4,5). ఈ పాఠంలో, మొదట యాజకుని కొరకైన మన అవసరత, రెండవది మెల్కీసెదెకు క్రమం చొప్పున యేసు ఎలా యాజకుడై ఉన్నాడో, మూడవది ఈ స్థానం కోసం ఆయన ముగించిన భూలోక తర్ఫీదు, నాలుగవది "నూతనమైనదియు జీవము గలదియు ఆయన శరీరము అను తెర ద్వారా ఏర్పరచబడినదియునైన మార్గమున" నేడు ఆయన ఎలా పనిచేయుచున్నాడో అనే సంగతులు ఆలోచించుదాం (హెబ్రీ 10:20). ఆత్మసంబంధమైన ఈ పరిధిలోని ఆరోగ్యకరమైన మానసిక వాతావరణాన్ని అనుభవించే వారికోసం యేసుక్రీస్తు ప్రధాన యాజకుడుగా ఎలా పనిచేస్తాడో ఈ పాఠంలో మనం అర్థం చేసుకొందాం. **హెబ్రీ పత్రికనుండే** ఎక్కువగా ఆలోచన చేస్తాం. అందుచేత, వేరొక విధంగా లేఖన భాగాల్ని సూచించకపోతే వచనములన్నీ హెబ్రీ పత్రికలోనివేనని గ్రహించండి. ఈ పాఠాన్ని ఆలోచించటానికి ముందు హెబ్రీ పత్రికను ఓ రెండు మారులు చదివితే చాల సహాయకరంగా వుంటుంది. సంఘములు కుమార త్వమును మరచిపోయెను; అందుచేత, వారొకప్పుడు శ్రమపడినట్లుగా ఇప్పుడు శ్రమలను స్వీకరించుటలేదు. చూడుము 10:32-39; 12:5-13. అలాగే వారు బోధకులుగా కనీసం విద్యార్థులుగా వృద్ధి చెందలేదు. వారికి ఆత్మీయ ఎదుగుదల సమస్యగా ఉండెను. (హెబ్రీ. 5:11-6:2).

### పాఠము

ఎనిమిదవ అధ్యాయం, ఆరవ వచనంలో ఇలా చదువుకోగలం. "ఈయనయైతే ఇప్పుడు మరి యెక్కువైన వాగ్దానములను బట్టి నియమింపబడి మరి యెక్కువైన నిబంధనకు మధ్యవర్తియైయున్నాడు. గనుక మరి శ్రేష్ఠమైన సేవకత్వమును పొంది యున్నాడు హెబ్రీ. 8:6." మనం పరలోకసంబంధమైన వ్యక్తులం. ఎందుకంటే, "నిజమైన పరిశుద్ధ స్థలమును పోలి హస్తకృతమైన పరిశుద్ధ స్థలములలో క్రీస్తు ప్రవేశింప లేదు గాని ఇప్పుడు మనకొరకు దేవుని సముఖమునందు కనబడుటకు పరలోకము నందు ప్రవేశించెను" (9:24). "క్రీస్తునందు" పరలోకసంబంధమైన పరిధిలోనికి మనం ప్రవేశించగలం ఎందుకంటే, "ఈయనయైతే పాపముల నిమిత్తమై సదాకాలము నిలుచు ఒక్క బలిని అర్పించి, అప్పటి నుండి తన శత్రువులు తన పాదములకు పాదపీఠముగా చేయబడువరకు కనిపెట్టుచు దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడాయెను" (10:12). మన పరిశుద్ధ తండ్రి పాపులతో సహవసించాడు. యేసు తండ్రియైన దేవునికి సదాకాలము అంగీకారమైన బలిఅర్పణ. ఎందుకంటే. ఆయన మొదటిగా దేవుని యొక్క చిత్తాన్ని నెరవేర్చాడు. మరియు "యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్కసారియే అర్పింపబడుటచేత ఆ చిత్తమునుబట్టి మనము పరిశుద్ధపరచబడియున్నాము" (10:10). నూతనజన్మ, నీతిమంతులుగా తీర్చబడుట మరియు పరిశుద్ధపరచబడుట అనే ఉపదేశాలు యేసు మనకు అర్పణం ప్రధాన యాజకుడు అనే వాస్తవాల మీదే ఆధార పడి ఉన్నాయి.

దేవుడు **దహించు అగ్నియై** ఉన్నందున "ధైర్యముగా పరిశుద్ధస్థలమునందు ప్రవేశించుటకు సంపూర్ణబలిని మనకోసం అర్పించటానికి ఒక ప్రధాన యాజకుడు మనకు అవసరం" (10:19, 20). హెబ్రీ గ్రంథకర్త వ్రాసిన ప్రకారం మన పాపములకు బలి అర్పించు ప్రధానయాజకుడు మనకు లేనియెడల "జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము"(హెబ్రీ. 10:31). అలాగే,

ఐదవ భాగంలో మనం ముందు చదువుకొన్న పాఠం ప్రకారం మన తండ్రి సముఖమున ప్రవేశించటానికి, దేవుని చిత్తము లేక దేవుని రాజ్యం విషయములోను యేసుక్రీస్తు యొక్క యాజకత్వం విషయములోను మనం విశ్వాసమును, మారుమనస్సుగల వైఖరిని కలిగి ఉండాలి.

> *అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది, దైవ కృప కలిగి యుందము. ఆ కృప కలిగి వినయ భయభక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవచేయుదము, ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు.* హెబ్రీ. 12:28, 29

పైన చెప్పబడిన లేఖనంలో "మన దేవుడు దహించు అగ్ని" అని హెబ్రీ గ్రంథకర్త సంక్షేపించుచు దేవుని సన్నిధిని సీనాయి కొండ వద్ద చూచిన విధంతో దేవునితో క్రైస్తవునికి గల సంబంధాన్ని పోల్చిచెప్పుచున్నాడు. దయచేసి, 12:18-39 చదవండి. ఇశ్రాయేలీ యుల్ని భయకంపితులుగా చేసిన కొండ యొద్దకు వారు వెళ్లారు. మనమైతే "జీవము గల దేవుని పట్టణమునకు, అనగా పరలోకపు యెరూషలేమునకు వచ్చినాము. తేడా ఏమిటి? "క్రొత్తనిబంధనకు మధ్యవర్తియైన యేసునొద్దకును, ప్రోక్షణ రక్తమునకు మనము వచ్చియుంటిమి" (12:24). ఈ సంగతుల విషయమైన మన విశ్వాసం, సరియైన వైఖరి అనేవి దహింపబడటానికి హేతువైన విషయములలో ఆయన శాంతిం చుననే ధైర్యాన్ని మనకిస్తాయి.

"మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు" అని యేసు చెప్పినాడు (మత్తయి 5:48). విశ్వాసులైన క్రైస్తవుల యొక్క లక్ష్యమిదియై యుండాలి. మనమెంత ప్రయత్నించినప్పటికి, ఈ లోకంలో ఈ సంపూర్ణ స్థితిని మనం సాధించలేము. అయితే ఇది మన గురిగా మనం మరణించాలి. "...మిమ్మును పిలిచిన వాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులై యుండుడి" అని పేతురు చెప్పాడు (1 పేతురు 1:14-16). అయినప్పటికి, "ఏభేదమును లేదు. అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు" అని పౌలు చెప్పినాడు (రోమా. 3:23). మనం పరిపూర్ణుల ముగను. పరిశుద్ధులముగను ఉండవలసినవారమై ఉన్నాము. కానీ మనం మన సొంత శక్తిచేత అంతటివారం కాలేము. మనతో సహవాసం చేయటానికి దేవుడు తన ప్రమాణాన్ని క్రిందికి తగ్గిస్తాడా? లేదు. అలా ఎన్నడును జరుగబోదు. కాని మన పాపములు, అపరాధములు బుద్ధి పూర్వకమైన పాపం అనే దాని క్రిందికి రాని యెడల ఆయనతో మనం సహవాసాన్ని కలిగి ఉంటాము. "పవిత్రుడును, నిర్దోషియు, నిష్కల్మ షుడును, పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్నవాడును, ఆకాశమండలము కంటె మిక్కిలి హెచ్చయినవాడునైన ఇట్టి ప్రధాన యాజకుడు మనకు సరిపోయినవాడు" (7:26).

మానవులను దేవుడు ఊరకే దహించగోరడు. ఎందుకంటే, ఆయన రాజ్యంలో అనేకమంది కుమారులు కావాలంటే ఆధారం మనమే. "ఏలయనగా, నీ దేవుడైన యెహోవా దహించు అగ్నియు, రోషముగల దేవుడునైయున్నాడు" అని ఇశ్రాయేలీ యులను మోషే హెచ్చరించిన తరువాత; "నీ దేవుడైన యెహోవా, కనికరముగల దేవుడు గనుక నిన్ను చెయ్యి విడువడు నిన్ను నాశనము చేయడు తాను నీ పితరులతో ప్రమాణము చేసిన నిబంధనను మరచిపోడు" అని కూడా చెప్పాడు (ద్వితి. 4:24,31). క్రైస్తవులతో దేవుడు ఒక క్రొత్త నిబంధనను చేసినాడు. ఆయన తన యొక్క కనికర మును బట్టి "క్రీస్తునందు" అనే స్థితిని మనకు అనుగ్రహించాడు. అచట యేసే ప్రధాన యాజకునిగా, పాప పరిహారార్థబలిగా మనకు సేవచేస్తున్నాడు.

> *మేము వివరించుచున్న సంగతులలోని సారాంశమేదనగా, మనకు అట్టి ప్రధాన యాజకుడు ఒకడున్నాడు. ఆయన పరిశుద్ధాలయమునకు, అనగా మనుష్యుడు కాక ప్రభువే స్థాపించిన నిజమైన గుడారమునకు పరిచారకుడైయుండి, పరలోకమందు మహామహుని సింహాసనమునకు కుడిపార్శ్వమున ఆసీనుడాయెను. ప్రతి ప్రధాన యాజకుడు అర్పణలను బలులను అర్పించుటకు నియమింపబడును. అందుచేత అర్పించుటకు ఈయనకు ఏమైన ఉండుట అవశ్యము.*
>
> హెబ్రీ 8:1-3

ఈ సంగతులన్నింటికీ కీలకమైన దేవునిఉద్దే శాలకు సంబంధించి, దేవుని ప్రజల చరిత్ర అంతటినీ తెలుసుకొనడం బైబిలు పఠనములో చాల ముఖ్యమైన విషయం. కనానులో దేవుడు కుటుంబంగా పనిచేసే ఒక జాతిని తన రాజ్యమును స్థాపించునట్లు కల్దీయుల దేశము నుండి అబ్రాహామును పిలిచిన సంగతి మూడవ భాగంలో మనం చదివిన పాఠములనుండి జ్ఞాపకం చేసు కొందాం. దేవుడు వారికి తండ్రియు, రాజునై ఉండెను. దేవునికి అంగీకారయోగ్యమైన దియు, మానవునిలో ఉన్నదియూనైన దాని మీద ఆధార పడి ఇదంతా స్థాపింపబడింది. మానవుని విశ్వాసమే ఆ ఆధారం. అయిన ప్పటికి, ఐగుప్తులో నుండి ఇశ్రాయేలీయులను దేవుడు పిలిచినప్పుడు వారిలో విశ్వాసం కానరాలేదు. అందుకే, దేవుడు వారిని మోషే ధర్మశాస్త్రం క్రిందికి తెచ్చాడు. ఆ ధర్మ శాస్త్రం శరీరానుసారంగా నెరవేర్చబడే ఆజ్ఞలు కలిగినట్టిది. దీనికి ముందు దేవుడు మెల్కీసెదెకు యాజకత్వం ద్వారాను జీవనియమం ద్వారాను తన ప్రజలతో వ్యవ హరించినాడు (7:15,16). మెల్కీసెదెకు క్రమం చొప్పున యేసు యాజకుడై ఉన్నాడు (7:17).

మెల్కీసెదెకు యాజకత్వాన్ని గూర్చి కొన్ని నిర్ణయాలు చేయటానికి "యాజకులు మార్చబడిన యెడల అవశ్యముగా యాజక ధర్మముసహా మార్చబడును" అనేసూత్రాన్ని మనం అనుసరింపవలసి వుంటుంది (హెబ్రీ. 7:12) మోషే ధర్మశాస్త్రం అధికార పూర్వకంగా అమలులోనికి రాగానే లేవీ యాజకత్వం స్థాపించబడింది. ఆ కాలంలో ధర్మశాస్త్ర విషయంలోను, యాజకత్వ విషయంలోను వచ్చిన మార్పు ఏది? ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వాలంటే మోషే ధర్మశాస్త్రం అనుగ్రహింపబడక పూర్వం పనిచేయుచున్న నియమాన్ని, యాజకత్వాన్ని మనం అర్థంచేసుకోవాలి. ఆదికాండము 14వ అధ్యాయం లోని వృత్తాంతాన్నిబట్టి, హెబ్రీ గ్రంథం 7వ అధ్యాయంలోని సమాచా రాన్నిబట్టి

యాజ కత్వం మెల్కీసెదెకు యాజకత్వమనీ, నియమం: "నాశనము లేని జీవమునకున్న శక్తిని బట్టి నియమింపబడినట్టిద"ని మనకు అర్థమౌతుంది(1 కొరింథీ.9:21) మెల్కి సెదకు యాజకత్వము ద్వారా, జీవనియమము ద్వారా దేవుడు ప్రజలతో తగుమాత్రపు సంబంధమును నెరపియున్నాడు (ఆది. 26:4,5; రోమా 5:13; 1 కొరింథీ.6:12; 10:23).

మానవుని కోసం అన్నియుగాలలోను జీవనియమం అంటే మనం ఎలా వుండాలో, ఎలా నడుచుకోవాలో అనేదానికి సంబంధించిన వర్ణన, మన శక్తిసామర్థ్యాల వివరణ ఉంటూనే వుంది. మరోవిధంగా చెప్పాలంటే, ఎల్లవేళలా, దేవుడు మానవుని కోసం యుక్తమైన, శ్రేష్ఠమైన జీవన విధానాన్ని వర్ణించి యున్నాడని మనమెరుగుదుము. ఆది. 26:5లో "ఏలయనగా, అబ్రాహాము నామాట విని, నేను విధించినదానిని, నా ఆజ్ఞలను నాకట్టడలను నా నియమములను గైకొనెనని," దేవుడు చెప్పినట్లు వ్రాయ బడింది. మోషే ధర్మశాస్త్రం ఇవ్వబడక పూర్వమే ఈ మాట చెప్పబడింది. యేసు క్రీస్తు యాజకత్వం మెల్కీసెదెకు క్రమంలోనిది. దేవుడు మన హృదయాల్లోనూ, మనస్సులలోనూ, వ్రాయగోరిన నియమం జీవమున కున్న శక్తినిబట్టి నియమింప బడినది ( హెబ్రీ. 7:15-22; 8:6-12). హెబ్రీ. 7:16లో వ్రాయబడిన జీవము అనే మాట "జోయే" (ZOE) అనే గ్రీకు పదం నుండి తర్జుమా చేయబడినది. నిత్యజీవం అనే ఈ మాటలోని జీవం కూడా ఇదే మాట నుండి వచ్చినది. యేసుక్రీస్తు యొక్క యాజకత్వ లక్ష్యం పరిశుద్ధాత్మ ద్వారా తండ్రియైన దేవునితో మనం సహవాసం అనుభవించటానికే. అదే సమయంలో మనం దేవుని కుమారుని సారూప్యంలోనికి మార్చబడటానికి అనుమతి ఇవ్వడమే (రోమా 8:29; 2 కొరింథీ. 6:16-18; 13:14).

యేసు తనంతట తానుగా ప్రధాన యాజకుడు కాలేదు. అయితే, దేవుడు, "నీవు మెల్కీసెదెకు యొక్క క్రమము చొప్పున నిరంతరము యాజకుడవై యుందువని" యేసుతో చెప్పాడు (హెబ్రీ. 5:6). **యాజకత్వము కొరకైన తర్ఫీదు యేసుకు అవసరమై ఉండినది.** భౌతికలోకం, భౌతికశరీరం అనేవి మాత్రమే సంపూర్ణుడయిన ప్రధాన యాజకునిగా సరిపోయే తర్ఫీదు ప్రదేశాలు. భౌతిక దేహంలో శోధింపబడుట అంటే ఏమిటో ఆయన ఎరుగవలసివుంది. "తాను శోధింపబడి శ్రమ పొందెను గనుక శోధింపబడువారికి సహాయము చేయగలవాడై యున్నాడు (హెబ్రీ. 2:18) తనను యాజకునిగా నియమించిన దేవునియందు యేసు విశ్వాసంగలవాడై ఉండి మనుష్య కుమారుడుగా తాను పొందిన శ్రమలవలన విధేయత నేర్చుకొనెను (హెబ్రీ.3:2; 5:8). సమస్త విషయాల్లో యేసు మనవలెనే శోధింపబడిన కారణాన మన బలహీనతలలో తాలిమి చూపగలవాడై ఉన్నాడు(హెబ్రీ. 4:15). సదాకాలం నిలిచే సంపూర్ణ పాపపరి హారార్థబలి కావటానికి దేవుని చిత్తాన్నే నెరవేర్చునట్లు రక్తమాంసాల్లో పాలివాడు కావలసిన అవసరం యేసుకు యేర్పడినది (హెబ్రీ. 2:14; 10:4-10). అయితే, మానవుల కోసం పాపపరిహారార్థ బలిగా యేసు సిద్ధపడుతునే నిత్యయాజకత్వానికి కూడా తర్ఫీదు పొందటం జరిగినది.

ప్రస్తుతం యేసు చురుకుగా పనిచేయుచున్న ప్రధానయాజకుడని మనం నిర్ధారిం చాలి. ప్రధానయాజకపదవి నిష్క్రియాత్మకంగా ఉండేది కాదు. అది అత్యంత క్రియాత్మకమైన స్థానం. ఎందుకంటే, మానవులంతా పాపులు యేసుద్వారానేతప్ప మరెవరి ద్వారాను దేవుని సమీపించలేరు. ప్రధాన యాజకుడిగా యేసు ఎలాంటి కేసుల్ని చూస్తాడు? ఆయన ఎంత మాత్రం దేవదూతల స్వభావాన్ని ధరించుకొనక అబ్రాహాము సంతాన స్వభావాన్ని ధరించికొని ఉన్నాడని హెబ్రీ గ్రంథకర్త చెప్పాడు (హెబ్రీ. 2:16). ప్రజల విషయమైన వ్యాజ్యాల్ని యేసు పట్టించుకొంటున్నాడు. అయిన ప్పటికీ, స్వనీతిపరులకు, పాపమును ఒప్పుకొనక మారుమనస్సు పొందని వారికిని ఆయన పరిచర్య చేయడు. కాని, "శోధింపబడిన వారికి సహాయం చేస్తాడు (హెబ్రీ. 5:18). ఆయన మన ఉత్తరవాది (1 యోహాను 2:1).

యేసు మరి ఎక్కువైన నిబంధనకు మధ్యవర్తియై ఉన్నాడు గనుక మరి శ్రేష్ఠమైన యాజకత్వమును పొందియున్నాడు(హెబ్రీ. 8:6). యేసు సేవకత్వం మరింత ఎక్కువ శ్రేష్ఠమైనది కావటానికి కారణం **ఆయన** యాజకత్వం మరియు ఆయన బలి. దేవుని సింహాసనం ఎదుట మన బలహీనతల్ని బట్టి ఆయన తాలిమి చూపుతాడు (హెబ్రీ. 4:15). మనము కనికరింపబడి సమయోచితమైన సహాయం కొరకు కృప పొందునట్లు మన తండ్రికి మన వైఫల్యాలను వివరించగలడు (హెబ్రీ. 4:16). ఈయన ద్వారా దేవుని యొద్దకు వచ్చువారి పక్షమున, విజ్ఞాపన చేయుటకు నిరంతరము జీవించు చున్నాడు గనుక వారిని సంపూర్ణముగా రక్షించుటకు శక్తిమంతుడై యున్నాడు. (హెబ్రీ. 7:23).

యేసు యాజకత్వంతో కలిసి పనిచేసే జీవనియమం దేవుని కుమారులుగా మనయొక్క అభివృద్ధిని మెరుగు పరచగలుగునట్లు యేసు యాజకత్వం పనిచేస్తుంది.

*మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను ఆ తరువాత తీర్పు జరుగును ఆలాగుననే క్రీస్తుకూడా అనేకుల పాపములను భరించుటకు ఒక్కసారే అర్పింపబడి, తన కొరకు కనిపెట్టుకొని యుండువారి రక్షణ నిమిత్తము పాపములేకుండ రెండవసారి ప్రత్యక్ష మగును. హెబ్రీ 9:27, 28*

## చర్చ కోసం ప్రశ్నలు

1. క్రీస్తు ప్రధాన యాజకుడిగా పనిచేసే ప్రజలు ఎవరు?
2. విశ్వాసముంచిన పాపి పరలోకసంబధమైన పరిధిలోకి ఎలా ప్రవేశించ గలడు?
3. మనకు ఒక ప్రధాన యాజకుడు ఏల అవసరం?

4. సీనాయి కొండవద్ద ఇశ్రాయేలీయుల పిల్లలు దేవుని సమీపించిన విధానంలోను, నేడు క్రైస్తవులు దేవుని సమీపించు విధానంలోను, భేదమేమి?

5. క్రైస్తవులు సంపూర్ణులూ, పరిశుద్ధులూ కావాలని ఆదేశించే లేఖనాల్ని భయం లేకుండ మనం ఎందుకు అంగీకరించగలం?

6. మోషే కిచ్చిన ధర్మశాస్త్రం క్రింద తనప్రజల్ని దేవుడెందుకుంచాడు?

7. మెల్కీసెదెకు యాజకత్వాన్ని గూర్చియు, దానిని వెంబడించిన నియమాన్ని గూర్చియు ఒక నిర్ణయం చేయటానికి మనకు సహాయం చేసే ఒక సూత్రాన్ని తెలపండి.

8. నాశనం లేని జీవమునకున్న శక్తిని బట్టి నియమింపబడిన నియమాన్ని వెంబడించిన యాజకత్వమేది?

9. ప్రధాన యాజకుని స్థానానికి యేసు ఎట్లు తర్ఫీదు పొందాడు?

10. యేసు యొక్క యాజకతర్ఫీదు క్రైస్తవులకు ఎట్లు లాభం చేకూర్చుతుంది?

11. ప్రధానయాజకుడిగా యేసు తీరిక లేకుండా పని చేస్తున్నాడని మనమేల నిర్ధారింపవచ్చును?

12. రెండవ రాకడలో యేసు మనవాళికి ప్రత్యక్షం కావటంలోని ఆయన యొక్క ఉద్దేశమేమిటి?